## జనసేన పార్టీయే ఊపిరిగా పార్టీ కోసం ఆరంభం నుంచి తపిస్తున్న

# జనసేన యువనేత కారుమూరి ఆంజనేష్

**కష్టపడిన ప్రతి ఒక్క కార్య కర్తను గుర్తించుకునే పవన్ క ళ్యాణ్, కారుమూరి ఆంజనేయ సేవలను మరిచారా?**

**పార్టీ ప్రారంభం నుంచి ఉన్నా జనసేన అధినేత పవన్ కళ్యా ణ్ పట్టించుకోరేంటో.?**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు**

**మధ్యలో వచ్చిన వారికి పద వులిచ్చి, కష్టపడే కారుమూరి ని గుర్తించరెందుకని ఆవేదన**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 16:**

పార్టీ ఆవిర్భావం నుం చి కష్టపడిన ప్రతి ఒక్క కార్య కర్త ను, గుర్తుపెట్టుకుని మరీ, వారికి సముచిత పదవి ఇచ్చి, గౌరవించే అలవాటున్న, జన సేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, బాపట్ల నియోజకవ ర్గంలో, జనసేన పార్టీయే ఊపి రిగా, బాపట్ల జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అహర్నిశ లు శ్రమిస్తూ, నర నరాన పవన్ కళ్యాణ్ పట్ల అభిమానాన్ని నింపుకుని, అనేక సేవా కార్యక్ర మాలను, జనసేన పార్టీ పేరిట చేస్తూ, జనహృదయ నేతగా, జనసేన యువనేత కారుమూ రి ఆంజనేయ, బాపట్ల జిల్లా వాసులకు అందరికీ చిరపరి చితమే. కానీ పార్టీ అధిష్టాన హృదయంలో,ఎందు కోగాని కారుమూరి ఆంజనేయ చోటు సంపాదించుకోలేకపోయారని, జనసేన పార్టీ కార్యకర్తలు, అభి మానులతో పాటు, ప్రజలు సై తం ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. నిన్నగాక మొన్న వచ్చిన వారికి పదవులుఇచ్చి, నిఖా ర్సైన జనసేన పార్టీ నేత కారు మూరి ఆంజనేయ ని, పార్టీ అధిష్టానం గుర్తిం చకపోవడం పట్ల, అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. తన తల్లి, జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన గుంటుపల్లి తులసితో కలిసి, జనసేన స్థా పించిన నాటి నుండి, నేటి వర కు అనేక పార్టీ కార్యక్రమాలతో పాటు, బాపట్ల జిల్లా వ్యాప్తం గా, అత్యధికంగా బాపట్ల ని యోజకవర్గ పరిధిలో, లెక్కలే నన్ని సామాజిక సేవా కార్యక్ర మాలు చేస్తూ, ప్రజల హృద యాలను ఆంజనేయ గెలుచు కున్నారు. మధ్యలో వచ్చి, ఆ ర్భాటం చేసిన కొంత మంది నాయకులకు పదవులు ఇచ్చి, పార్టీ ప్రారంభించినప్పటి నుం డి, పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి కి, పదవి ఇవ్వకపోవడం బా ధాకరమని, పార్టీ కార్యకర్తలు, అభిమానులే కాకుండా, ప్రజ లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, జనసేన పార్టీయే ఊపిరిగా, పా ర్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తు న్న కారుమూరి ఆంజనేయ ని గుర్తించి, సముచిత పదవిని ఇచ్చి, పార్టీ కోసం కష్ట పడే ప్రతి ఒక్కరిని గుర్తిస్తారన్న ఆత్మవిశ్వాసాన్ని, పార్టీ శ్రేణు లకు కల్పించేలా, పార్టీ అధి నేత పవన్ కళ్యాణ్, వ్యవహ రిస్తారన్న ఆశాభావాన్ని, ప్రజ లు వ్యక్తం చేస్తున్నారు. జనసే న అధినేత పవన్ కళ్యాణ్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## రోడ్లపై ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 16**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం ప్రారంభించారు. ఈ సంద్భంగా, కలెక్టరు కార్యాల యంలో రహదారి భద్రత కి సంబంధించిన ప్రచార బ్యానర్స్ మరియు పోస్టర్స్ ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహింపబడతాయని ఆయన వెల్లడించారు. అనుకోకుండా సంభవించే రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదాల సంఖ్య ను జీరో కు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఆయన కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి లో రహదారి భద్రత పై అవగాహన పెంచేందుకు గాను రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయిన రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్ మరియు వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విజయమ్మ, డి సి హెచ్ ఎస్ శేషు కుమార్, బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ, రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజా సాల్మన్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో, ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు







**చీరాల, జనవరి 16, పెన్ పవర్**

చీరాల మండలంలోని, ఈపూరుపాలెం పద్మనాభుని పేట నందు, శ్రీ భద్రావతి సమే త భావనాఋషి స్వామి తిరు ణాల మహోత్సవ కార్యక్రమం లో, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని, ప్రత్యేక పూజలు ని ర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**వేటపాలెం , పెన్ పవర్, జనవరి 16:**

వేటపాలెం మండలం రామన్నపేట శివార్లలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న పేకాట స్థావరంపై ఎస్. ఐ మీసాల వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి గురువారం మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో పేకాట ఆడుతున్న ఏడుగురు పోలీసులకు దొరికారు.వారి వద్ద నుండి 3020 రూపాయల నగదును ఎస్సై స్వాధీనపరచుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. మండల పరిధిలో ఎవరు ఎలాంటి జూద కార్యకలాపాలు సాగించరాదని ఎస్ఐ హెచ్చరించారు.



# అధైర్య పడవద్దు... అండగా ఉంటా...



## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య



**చీరాల, జనవరి 16, పెన్ పవర్**

అధైర్య పడవద్దు..., అండగా ఉంటా.., అని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య,మృతి చెందిన అన్న దమ్ముల కుటుంబ సభ్యులను, పరామర్శించి ధైర్యం చెప్పి, భరోసా ఇచ్చారు. కళ్లముందే అన్నయ్య గుండె పోటుతో చని పోవటంతో, ఆ మరణ వార్త విని, అదే హాస్పిటల్లో నిముషా ల వ్యవధిలో, తమ్ముడు కూడా హఠాన్మరణం చెందిన, హృద య విదారక ఘటన జరిగిన సంగతి తెలిసిందే. అయితే విషయం తెలుసుకున్న ఎమ్మె ల్యే ఎం.ఎం.కొండయ్య, చీరాల మున్సిపల్ పరిధిలోని, 14వ వార్డు గొల్లపాలెంలో, వారి స్వ గృహంకు వెళ్లి, మృతుల కు టుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కొండయ్య మాట్లాడుతూ, ఓ వైపు తండ్రి చనిపోయి, కు టుంబ భారం మోస్తున్న పెద్ద కొడుకు, గుండెపోటుతో మృతి చెందటం, ఆ వెంటనే తమ్ము డు కూడా మృతి చెందటం, త న హృదయాన్ని కలచి వేసింద ని అన్నారు. ఇలాంటి ఘటన పగవారి ఇంట కూడా జరగకూ డదని,మానవత్వం మంట కలి సిపోతున్న ఈ రోజుల్లో, ఇలాం టి అన్నదమ్ములు ఉండటం, ఎంతో అరుదు అన్నారు. అ లాంటి వారిరువురు, మన మ ధ్య లేకపోవడం, ఎంతో దుర దృష్టకరమన్నారు. భర్తను కో ల్పోవడంతో పాటు, తన ఇద్దరి కొడుకులు ఒకేసారి మృతి చెం దటంతో, ఆ తల్లి బాధ చెప్పలే నిదన్నారు. మృతుల కుటుం బానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. ఈ కష్ట కాలంలో కుటుంబ స భ్యులు ధైర్యంగా ఉండాలని, ఎమ్మెల్యే కొండయ్య వారికి చె ప్పారు. ఎమ్మెల్యే కొండయ్య వెంట తెలుగుదేశం పార్టీ నేత లు, పలువురు కూటమి నాయ కులు ఉన్నారు.

## గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు

**- స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ దామోదర్**







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 16**

పొన్నలూరు మండలం శివన్న పాలెంకు చెందిన నోసిన మాధవ (26 సం), నోసిన నవ్య (21 సం) నోసిన జెస్సికీ (16 సం) కొండా బత్తిన యామిని (15 సం), గురువారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు సింగరాయకొండ సమీపంలో ఉన్న పాకల బీచ్ కు వచ్చి సముద్రంలో నీటిలో ఆడుకుంటూ ఉండగా అలల తీవ్రతకు సముద్రంలోకి కొట్టుకొని పోగా వారిలో నవ్యని కాపాడగా మిగిలిన ముగ్గురి మృత దేహాలు లభ్యమయ్యాయి. సింగరాయకొండ, హనుమాన్ నగర్ కు చెందిన చెందిన తమ్మి శెట్టి పవన్ (22 సం), అతని స్నేహితులు రవి తేజ, రాజేష్ కలసి సముద్రంలో నీటిలో ఆడుకుంటూ ఉండగా అలల తీవ్రతకు సముద్రంలోకి తమ్మి శెట్టి పవన్ (22 సం) సముద్రంలో గల్లంతయినాడు. అతని ఆచూకీ కోసం గజ ఈతగాళ్లు, జాలర్లు సహాయంతో మెరైన్ పోలీసులు , లోకల్ పోలీసుల గాలిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన వెను వెంటనే రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, అధికారులు స్వయంగా బీచ్ వద్దకు చేరుకొని ప్రమాదం గురించిన వివరాలు తెలుసుకొని తీరా ప్రాంతంలో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాకల బీచ్ లో గల్లంతైన వారి మృతదేహాలకు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నివాళి అర్పించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు పొన్నలూరు మండలం, శివన్నపాలెంకు చెందిన నలుగురు పాకాల బీచ్ వద్దకు విహారయాత్ర నిమిత్తం వచ్చినట్లు, వారు సముద్రంలో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా ఉవ్వెత్తిన వచ్చిన పెద్ద అలల వలన అందరూ సముద్రంలో మునిగిపోయినట్లు, వెంటనే స్థానికులు, పోలీసులు అప్రమత్తం అవ్వడంతో వారిలో ఒకరైన నవ్య ను కాపాడటం జరిగిందని, గల్లంతయిన ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయని, తమ్మిశెట్టి పవన్ ఆచూకీ కోసం పడవలతో గజ ఈతగాళ్లు, జాలర్లు సహాయంతో స్థానిక పోలీసులు, మెరైన్ పోలీస్ సిబ్బంది కలిసి ముమ్మరంగా గాలిస్తున్నారని అలల ఉధృతి వలన ప్రమాదం సంభవించిందని తెలిపారు. ప్రస్తుతం రాత్రి సమయంలో గాలింపు చర్యలు ఆపడం జరిగిందని, మరల ఉదయానే గాలింపు చర్యలు మొదలుపెట్టడం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బీచ్ కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని, వారి కోసం పోలీసు వారు ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకున్నారని, ప్రజలందరూ పోలీస్ వారి సూచనలను పాటించాలని, పోలీసు వారు చెప్పిన నియమాలను పాటించడం వలన క్షేమంగా విహారయాత్ర ముగించుకొని గమ్యస్థానానికి చెరుకోవచ్చునని, అలల తీవ్రత వలన ఈ సంఘటన చోటుచేసుకుందని, కావున పోలీసు వారు సూచనలను ఖచ్చితంగా ప్రజలందరూ పాటించాలని కోరారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఎస్సైలు తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే యం.యం.కొండయ్య







**చీరాల, జనవరి 16, పెన్ పవర్**

చీరాల మున్సిపల్ పరి ధిలోని, పాపరాజుతోట శ్రీకృష్ణ గోశాల,శ్రీకృష్ణ ఊరేగింపు కార్య క్రమంలో,తెల్లగాంధీ బొమ్మ దగ్గర శ్రీ భద్రావతి సమేత భావనా ఋషిస్వామి తిరుణాలమహో త్సవ కార్యక్రమంలో, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని, ప్ర త్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరణ



**రిపోర్టర్ ఒంగోలు సిటీ,పెన్ పవర్ జనవరి 16**

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీలను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నడిపినేని వెంకట్రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నాగరాజు, క్రియాశీలక సభ్యులు గుండ్ల మధు, మాదాల కోటేశ్వరరావు, పి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరణ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 16**

ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ గా ఎస్. జాన్సన్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

# వాక సత్యనారాయణ కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్



**పెన్ పవర్ పామూరు జనవరి 16**

సిఎస్ పురం మండలం వెంగనగుంట గ్రామం నందు గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త వాక సత్యనారాయణ కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, ఉప్పలపాటి హరిబాబు, రామ్మూర్తి, పిడుగు శీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ డిఎస్పి రమేష్‌ని ఘనంగా సన్మానించిన అమర వేదగిరి గుప్తా



**కావలి పెన్ పవర్ జనవరి 16**

తెలంగాణలో రాష్ట్రం ఖమ్మం ఏసీబీ,డిఎస్పి గా పనిచేస్తున్న ఏకాంబరం రమేష్ సంక్రాంతి పండుగ సందర్భంగా కావలికి వచ్చిన సందర్భంగా ఆయన స్వగ్రామంలో అమర వేదగిరి గుప్త ఆధ్వర్యంలో 1983 టెన్త్ క్లాస్ బ్యాచ్ అయిన బాల్య మిత్రులందరు కలసి ఘనంగా సన్మానించి సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమర వేదగిరి గుప్తా తో పాటుగా వెంక రెడ్డి, బొగ్గవరపు శ్రీనివాసులు, టీచర్ ప్రసాద్, ఏల్చూరి వెంకట రవికుమార్, కొత్తూరు సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇటు పర్యటనలు - అటు ప్రారంభోత్సవాలు

### - పాల్గొన్న ఎం పి మాగుంట.. ఎమ్మెల్యే దామచర్ల.. జనసేన నాయకులు రియాజ్, కంది రవి శంకర్

















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 16**

ఒంగోలు శాసన సభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జనసేన నాయకులు షేక్ రియాజ్.. కంది రవి శంకర్ తదితరులతో కలిసి పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని రంగారాయుడు చెరువు నందు చెన్నకేశవస్వామి తెప్పోత్సవం కార్యక్రమంతో పాటు కొప్పోలులో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 29వ డివిజన్ గద్దలగుంటలో 29వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గద్దలగుంట పారువేట ఉత్సవానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

### మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్

**పొదిలి, పెన్ పవర్ జనవరి 16**

ప్రభుత్వం రైతాంగం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు గురువారం నాడు మండలంలోని ఇవ్వలేరు, బుచ్చన్నపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి, ఆయా పంటల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి సంధ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఆర్టీసీలో డ్రైవర్ దే కీలక పాత్ర

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు




**పొదిలి , పెన్ పవర్ జనవరి 16**

ఆర్టీసీలో డ్రైవర్ డే కీలకపాత్ర అని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు అన్నారు గురువారం నాడు పొదిలి ఆర్టీసీ డిపో గ్యారేజీలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత మాసోత్సవాల సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు సభకు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవాణా పరంగా ప్రజలకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందిస్తుందని ఆయన కొనియాడారు ప్రయాణికుల భద్రత పూర్తిగా డ్రైవర్ మీదనే ఆధారపడి ఉంటుందని, అందువల్ల డ్రైవర్లు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు సభలో ట్రాఫిక్ విభాగపు అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మి ఆర్టీసీ యూనియన్ల నాయకులు, సార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 5 గంటలకు హాజరవ్వాల్సిందే

### -పారిశుద్ధ్య పనులపై శానిటరీ సూపెర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ కోడూరు ఆదేశం

### - పారిశుద్ధ్య పనులు.. అన్న క్యాంటీన్ లను పరిశీలించిన కమిషనర్





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 16**

రోజు వారి శానిటరీ పర్యవేక్షణ లో భాగంగా గురువారం 4, 1 వ శానిటేషన్ డివిజన్లలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్.కోడూరు వెంకటేశ్వర రావు పర్యటించారు. ముందుగా 4 వ శానిటేషన్ డివిజన్ లో పరిధిలో గల ట్రంక్ రోడ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి శానిటేషన్ ఇన్స్పెక్టర్ కి పలు సూచనలు చేశారు. అనంతరం 1 వ శానిటేషన్ డివిజన్ లో అద్దంకి బస్టాండ్.. కర్నూల్ రోడ్ లో జరుగుతున్న రోడ్ స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇక పై ప్రతిరోజూ ఉదయం 5 .30 నిమిషములకు తప్పనిసరిగా వర్కర్స్ అందరు కూడా పని చేస్తూ ఉండాలని వారి హాజరుని 5 గంటల నుంచి తీసుకోవాలని శానిటరీ సూపెర్వైజర్.. శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజూ ఉదయం శానిటరీ సెక్రటరీలు తప్పనిసరిగా వర్కర్స్ యొక్క హాజరు సమయానికి హాజరవ్వాలని అన్నారు. ఈ పర్యటన లో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ తోపాటు శానిటరీ సూపెర్వైజర్ పిచ్చయ్య, బాబ్జి , శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆంజనేయులు, మిరియం శ్రీను సంబంధిత సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

**అన్న కాంటీన్ పరిశీలన ..:** కర్నూల్ రోడ్ లోని పవర్ ఆఫీస్ వద్ద గల అన్న కాంటీన్ ని పరిశీలించారు. కాంటీన్ నందు పేద ప్రజలకు అందచేస్తున్న ఇడ్లి, పొంగల్ తో పాటు సాంబార్ యొక్క రుచిని పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం టిఫిన్ ఏ సమయంలో వస్తుందో అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. అలానే అన్న కాంటీన్లో ప్లేట్ లను శుభ్రపరిచే స్థలాన్ని పరిశీలించి, ప్లేట్లను శుభ్రపరిచేందుకు వేడి నీరు ఉపయోగిస్తున్నారో లేదో పరిశీలించారు. అన్న కాంటీన్ పరిసరాలలో ఉన్న నడకదారిలో గల టైల్స్ ని సరిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ, ఒంగోలు నగరంలో గల 4 అన్న కాంటీన్ లకు నోడల్ ఆఫీసర్లను నియమించటం జరిగిందని, వీరు ప్రతి రోజు తప్పనిసరిగా వారికి కేటాయించిన అన్న కాంటీన్ ని పరిశీలించి అక్కడ పేదప్రజలకు అందించే ఆహారం నాణ్యత గురించి రోజు వారి నివేదిక అందించే విధముగా ఆదేశించినట్లు తెలిపారు.

## గొలగమూడి బోధనలు జగతికి దీవెనలు

### – పొన్నూరు వెంకట శ్రీనివాసులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 16**

ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టు అన్న సూక్తి గొలగమూడి శ్రీ వెంకయ్య స్వామి ప్రబోధించేవారని, గొలగమూడి బోధనలు జగతికి దీవెనలు ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. సంతపేటలోని గొలగమూడి వెంకయ్య స్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్త వేదసారాన్ని శ్రీకృష్ణ స్వరూపమైన వేదవ్యాసుడు పరులకు సేవ చేయటమే పుణ్యమే అని, పరులను పీడించటమే పాపమని చెప్పారన్నారు.పాప పుణ్యాలు మనం చేసే కార్యక్రమాల మీద ఆధారపడి ఉంటాయని తెలిపారు. తన ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో మూఢత్వాన్ని తొలగించి హేతుబద్ధమైన భగవత్ ఆరాధన దిశగా ఆధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహిస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య భక్త బృందం సత్కరించారు. అర్చక స్వామి సూరపురాజు రాముశర్మను ఈ సందర్భంగా సత్కరించారు. గొలగమూడి వెంకయ్యస్వామి వారికి హారతులు ఇచ్చి పూజా కార్యక్రమాన్ని జరిపించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దద్దాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైయస్సార్సీపి మండల నాయకులు



**పెన్ పవర్ పామూరు జనవరి 16**

పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందు గురువారం కనిగిరి వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ క్యాలెండర్ ను వైసీపీ మండల నాయకులు ఆవిష్కరించిన.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి,అంబటి కొండా రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా,కో–ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, ఎస్సీ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య,ఇర్రి కృష్ణారెడ్డి, ప్రేమ్ కుమార్,గడ్డం వెంకట నారాయణ రెడ్డి,షైక్ రసూల్,దండు నారాయణ రెడ్డి,చల్లా నారాయణ,సిహెచ్ గిరిబాబు, షైక్ రసూల్, పోలేపల్లి బాల సిద్దయ్య,చెనికల వెంగళ రావు,షైక్ రసూల్ ఖాన్,షైక్ కాలేషా,బుక్కాపురం సర్పంచ్ మూరుబోయిన గోవర్ధన రాధాకృష్ణా, బి.రాజు, కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, ఉడుముల ఆది నారాయణ రెడ్డి,చిలంకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పిరికిటి వెంకట నారాయణ మరియు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి





**వలేటివారిపాలెం పెన్ పవర్ జనవరి 16**

చలి నేపథ్యంలో పొగమంచు తీవ్రత పెరిగింది. రాత్రి పొద్దుపోయిన తరువాత నుంచి ఎండ వచ్చేంత వరకు పొగమంచు ప్రభావం కనిపిస్తోంది. ఈ తరుణంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్సై మరిడి నాయుడు అన్నారు. గురువారం పోలినేని పాలెం టోల్ గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్, లైసెన్స్ మరియు వాహనాలకు సరియైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. అనంతం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు వీలైనంత వరకు తెల్లవారు జాము ప్రయా ణాలు తగ్గించుకుంటే మంచిదని నిపు తెలిపారు. ప్రధానంగా రహదారుల పై పోగ మంచుతో ముందు ఉన్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితులు గత నాలుగు రోజులుగా ఎక్కువగా నెలకొన్నాయి. వాహనదారులు వేగంగా వెళ్లడం వల్లనే ఎక్కువగా ప్రమాదాలకు కారణమవుతున్నారని చెప్పారు. పొగమంచు కురుస్తున్న సమయంలో వాహనదా రులు జాగ్రత్తగా నడిపించడంతో పాటు వాహనాన్ని కండిషన్లో ఉంచు కోవాలన్నారు. శీతాకాలంలో జరుగుతున్న ప్రమాదాలలో ఎక్కువగా శాతం రహదారిపైనే చోటుచేసుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారణం వాహనదారులు వేగంగా వాహనాలను నడపడమేనని తెలుస్తుంది. పొగమంచు కారణంగా ముందుగా వెళ్లే వాహనాలు కనిపించ కపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో లైట్లు వేసుకుని మెల్లిగా వెళ్లాలని పోలీసులు స్పష్టమైన సూచన చేస్తున్నారు. వేగంగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు.

## ఆడుతు అందరిని ఉత్తేజ పరిచిన తాటిపర్తి

### ఉత్సాహపూరితంగా మారిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంట్

### నిర్హకుడిగా కాకుండా క్రిడాకారుడిగా మారిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 16**

ఆంధ్రా పండుగ సంక్రాంతి పండుగ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంట్ లో, స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వకుడిగా కాకుండా క్రిడాకారుడిగా మారి ఆద్యాంతం క్రికేట్ క్రిడాకారులలో ఉత్తేజం నింపారు.నియోజకవర్గ కేంద్రలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికేట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్నాన్నా క్రికేట్ టోర్నమెంట్ ను అడ్డుతగిలేందుకు టిడిపి నాయకులు ఎన్ని కుట్ర రచన చేసిన ,గురుకుల పాఠశాల మరియూ ప్రవేటు స్థలం అయిన స్విమ్మింగ్ ఫూల్ ప్రాంతంలో అధిక సంఖ్యలో వచ్చిన టీంలతో హోరాహోరి పోటిలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ టోర్నమెంట్ జరిగే రెండు గ్రౌండ్ లవద్ద తానే స్వయంగా పాల్గొని పర్యవేక్షణ చేయడం విషేశం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు ఇంతటి ఉత్సాహవంతమైన యువ క్రిడాకారులు ఈ నియోజకవర్గంలో ఉండటం అభినందనీయమని,క్రీడాకారుల పోటితత్వం చూస్తుంటే మరెన్నో క్రీడలు నిర్వహించేందుకు తాను సిద్దంగా ఉన్నానని అన్నారు.ఆదరణ,ప్రోత్సాహం లేకపోతే మట్టిలో మాణిక్యాలైన క్రిడాకారుల ప్రతిభ కనుమరుగవుతుందని ,తాను వివిధ క్రిడలను నియోజకవర్గంలో నిర్వహించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నానని అన్నారు.క్రికేట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందని పడిలేచే కెరటంల గెలుపే లక్ష్యంగా పోటిలో పాల్గొని క్రిడాకారులు ఆడుతున్నతీరు రాష్ట్రస్థాయి క్రీడలను తలపిస్తున్నాయని కోనియాడారు. గురువారం జరిగిన క్రికేట్ టోర్నమెంట్లో గెలుపొందిన వివిధ గ్రామాల ఆటగాళ్ళతో ఆయన హాల్ చల్ చేసారు.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పోటిలో పాల్గోన్న యువకులతో సరదా సంభాషనలు చేస్తు గ్రౌండులో తాను బౌలింగ్ ,బ్యాటింగ్ చేస్తు వారి టింలలో సభ్యుడిగా మారిపోవడం విశేషం.



## డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఘన సన్మానం



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 16**

గిద్దలూరు పట్టణంలోని 11.వ వార్డులో సంక్రాంతి సంబరాలు బెల్లం నరసింహారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి సంక్రాంతి సంబరాలను 11.వ వార్డులో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులంతా ఆర్థిక సహకారం అందిస్తున్నారని, సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, స్కిప్పింగ్, పురుషులకు క్రికెట్, చెస్, క్యారమ్స్ తదితర ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవలే గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా వార్డు సభ్యులందరు ఘనంగా సన్మానించారు . వార్డ్ కౌన్సిలర్ లొక్కు రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ఉపాధ్యాయునికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి దాసరి నరసయ్య, బెల్లం చెన్నయ్య , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు.

## సంక్రాంతి సంబరాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన ఆకుపాటి




**పెన్ పవర్ పామూరు జనవరి 16**

మండలంలో గోపాలపురం గ్రామం నందు గురువారం సంక్రాంతి సంబరాలలో భాగంగా కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజయతలకు బహుమతులు టిడిపి యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో బోయిన రాముడు , ఆకుపాటి మిత్రబృందం, గోపాలపురం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

### – ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 16

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, పద్మశ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని జనవరి 18న ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించి, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రక్తదాన శిబిరాలను, సేవా కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

